
అందుకే దూరంగా ఉన్నా.. క్షమాపణలు చెప్పిన నజ్రియా
మిగతాది 8లో

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

ఇదండీ..కబురు..




కంగారు పడకు.. నెలజీతం నుంచే అడిగాడు..
నెల ఆదాయం నుంచి వాటా అడగలేదు!

సంపుటి : 23 సంచిక : 122 | శుక్రవారం ఏప్రిల్ 18 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

# చిన్నారికి అండగా సీఎం రేవంత్ రెడ్డి..
# కోమాలో ఉన్న బాలిక మెరుగైన చికిత్సకు ఆదేశం

కబురు న్యూస్,నల్లగొండ ఏప్రిల్ 17:
కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలిచారు.మూడు నెలలుగా కోమాలో ఉన్న బాలికకు మెరుగైన చికిత్సకు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వార్త పత్రికలు చదువుతూ బాలిక స్థితికి చలించిపోయారు. బాలిక ఆరోగ్య స్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడాలని అధికారులకు చెప్పారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు.నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నందికొండకు చెందిన హారిక కొద్ది రోజుల క్రితం ఇంటిముందు ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన హారిక కోమాలోకి వెళ్లింది. అప్పటినుంచి కుటుంబ సభ్యులు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అయినా నయం కాలేదు.బాలిక తండ్రి రెండేళ్ల క్రితం చనిపోవడం..కుటుంబం పేదరికంలో ఉండటంతో మెరుగైన చికిత్స అందించలేకపోయారు. వైద్యం కోసం ఆదుకోవాలని హారిక తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.వార్తాపత్రికల్లో చిన్నారిపై వచ్చిన కథనాలను చూసిన సీఎం రేవంత్ రెడ్డి చలించిపోయారు. హారికకు మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు చిన్నారి కుటుంబ సభ్యులు.





## వక్ఫ్‌బోర్డు ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద ముస్లింలకు పంచుతాం: కిషన్‌రెడ్డి



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 17: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు ఆస్తులను డిజిటలైజేషన్ చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఎప్పటికప్పుడు ప్రకటిస్తామన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు ఆస్తులపై వచ్చిన ఆదాయంలో లాభాన్ని పేద ముస్లింలకు పంచుతామన్నారు. దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూమి కబ్జాకు గురైందని, ముస్లిం సమాజం వాస్తవాలు గుర్తించాలని కోరారు. జిల్లాల్లో నిర్వహించే సమావేశాలకు అన్ని వర్గాల వారిని ఆహ్వానించాలని పార్టీ నేతలను కోరారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణలోని అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నేతలకు సూచించారు.

## 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్: భట్టి విక్రమార్క



కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 17:
నగరంలోని పుప్పాలగూడ పరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. “వివిధ సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీజీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తాం. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి” అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ‘వారిని సోషల్ బాయ్ కాట్ చేయాలి’



2లో

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 17: కేటీఆర్, హరీష్ రావు, కవితలను సోషల్ బాయ్ కాట్ చేయాలని అంటున్నారు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు. 14 నెలల నుంచి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని వీరు చేయలేదని, అందుచేత ఆ ముగ్గుర్ని సోషల్ బాయ్ కాట్ చేయాలని రఘునందన్ రావు సూచించారు.

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

» ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు

» సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి

» మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 17:
తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ-ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు.



మిగతాది 2లో



## ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు: మహేశ్‌కుమార్ గౌడ్

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 17:
కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటుపడ్డారన్నారు.

2లో



## హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల ధర్నా

కబురు న్యూస్,హైదరాబాద్,ఏప్రిల్ 17:
నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## సీబీఐ, ఈడీపై ఆధారపడి భాజపా ప్రభుత్వాన్ని నడుపుతోంది: మంత్రి పొన్నం

కబురు న్యూస్ సిద్దిపేట,ఏప్రిల్ 17:
దేశాభివృద్ధి కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్‌లో ఆయన పర్యటించారు. ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇది కచ్చితంగా రాజకీయ కక్ష సాధింపే అన్నారు.“సీబీఐ, ఈడీపై ఆధారపడి భాజపా ప్రభుత్వాన్ని నడుపుతోంది. మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసినా ఆ పార్టీ వాళ్లు మాట్లాడలేదు. రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపు ధోరణి మంచిది కాదు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం” అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.



## దేశంలోనే రోల్‌మోడల్‌గా ‘భూ భారతి’ చట్టం- మంత్రి పొంగులేటి

కబురు న్యూస్,మద్దూరు ఏప్రిల్ 17:
ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో ‘భూభారతి’పై ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు.“ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు.



2లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

మొదటిపేజీ తరువాయి
కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు ఆధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

## సంపాదకీయం



## హార్వర్డ్ ప్రతిఘటనా స్వరం!

అంతటా ఒక అనిశ్చితి, దాన్ని మించిన సందిగ్ధత అలముకున్నవేళ నిశ్చయంగా, నిర్భయంగా వినబడిన గొంతు ఇప్పుడు అమెరికాలో సర్వత్రా ప్రతిధ్వనిస్తోంది. ఆ గొంతు ప్రపంచంలోనే అత్యుత్తమశ్రేణి విద్యాసంస్థల్లో ఒకటైన హార్వర్డ్ విశ్వవిద్యాలయానిది. ఆ విశ్వవిద్యాలయం ఇంతవరకూ లక్షలాది విద్యార్థులకు పాఠం చెప్పివుండొచ్చు. కానీ తనతో ఏకీభవించనివారిని ససేమిరా సహించని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వంటి నేతకు పాఠం నేర్పాలని చూస్తే భారీ మూల్యం చెల్లించాల్సివుంటుంది. అది తెలిసి కూడా హార్వర్డ్ దృఢంగా నిలబడటం ఈ కాలంలో అతి పెద్ద వార్త. పాలస్తీనా అనుకూల ఉద్యమకారుల్ని పట్టించి ఇవ్వాలనీ... వైవిధ్యత, సమానత, సమ్మిళిత (డీఈఐ) విధానాల ద్వారా 'అందరికీ అవకాశాలిచ్చే' పేరిట ప్రతిభపై వివక్ష ప్రదర్శిస్తున్న వైఖరి విడనాడాలనీ ట్రంప్ కొంతకాలంగా హెచ్చరిస్తున్నారు. ఒప్పుకోకుంటే నిధులు ఆపేస్తామని హుకుం జారీచేశారు. దేశంలోని 60 ప్రధాన విశ్వవిద్యాలయాల్లో చాలా భాగం ఆయన ఆదేశాలకు తలొంచాయి. కానీ హార్వర్డ్ నిర్భయంగా నిలబడింది.'మా వ్యవహారాల్లో మీకేం పన'ని ఎదురు ప్రశ్నించింది. వర్త మాన పరిస్థితుల్లో ఈ చర్య చిన్నదేం కాదు. మొన్న జనవరిలో అధికార పగ్గాలు చేపట్టింది మొదలు ట్రంప్ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. కోర్టులనే ధిక్కరిస్తున్నారు. అక్రమ వలసదారుగా పౌర బడి, ఒక పౌరుడిని ఎల్‌సాల్వెడార్ జైలుకు పంపిన వ్యవహారమే ఇందుకు ఉదాహరణ. పొరబడ్డా మని ఒప్పుకుంటూనే అతన్ని వెనక్కితేలేమని కోర్టులో ప్రభుత్వం మొండికేసింది. ఆరు నూరైనా తేవాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించగా మౌనమే జవాబైంది. మర్నాడు అమెరికా సందర్శించిన ఎల్‌సాల్వెడార్ అధ్యక్షుడు 'అతన్ని అప్పగించేది లేద'ంటూ సాక్షాత్తూ వైట్‌హౌస్‌లో ప్రకటించారు.విశ్వవిద్యాలయాలు కళాశాలల కన్నా భిన్నమైనవి. అవి ప్రశ్నించడాన్ని ప్రోత్సహిస్తాయి. కొత్త ఆలోచనల్ని స్వాగతిస్తాయి. భిన్న ధోరణులపై పరిశోధనకు అవకాశమిస్తాయి. అందుకే అవి జ్ఞానకేంద్రాలు. ఎంతమందికి పట్టాలు పంపిణీ చేశామన్నది కాక, ఎటువంటి విశిష్ట వ్యక్తులను సమాజానికి అందించగలిగామన్నది లెక్కేస్తాయి. రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికా సర్కారు విశ్వ విద్యాలయ పరిశోధనలకూ, సృజనాత్మక ఆవిష్కరణలకూ భారీయెత్తున ఖర్చుచేసింది. ఫలితంగా అపారసంఖ్యలో ఆవిష్కరణలు సాధ్యమయ్యాయి. అనేక కొత్త ఉపకరణాలు అందుబాటులో కొచ్చాయి. చికిత్సకు లొంగని ఎన్నో వ్యాధులు చిత్తగించాయి. ఆయుఃప్రమాణం పెరిగింది. కంప్యూ టర్లు మొదలుకొని రోబోటిక్స్, కృత్రిమ మేధ వరకూ అన్నిటికన్నీ కేవలం ఈ పరిశోధనల పర్యవసానమే. లైబ్రరీలు, లేబొరేటరీలు దాటుకుని పరిశ్రమల్లో పురుడు పోసుకున్న ఉత్పత్తులు ఎన్నెన్నో! వాటివల్ల అసంఖ్యాకంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయి.పర్యవసానంగా ఇదంతా సమాజ ఆధునికతకు తోడ్పడింది. గత నెలలో విడుదలైన ఒక నివేదిక ప్రకారం జాతీయ ఆరోగ్య సంస్థ (ఎన్ఐహెచ్) నిరుడు పరిశోధనలకు వ్యయం చేసిన 3,690 కోట్ల డాలర్ల సొమ్ము 9,450 కోట్ల డాలర్ల విలువైన ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడింది. సరుకుల తయారీ, పంపిణీ, వినియోగం, ఇతర అనుబంధ సర్వీసులు ఈ కార్యకలాపాల్లో భాగం. 4,08,000 ఉద్యోగాల కల్పన సాధ్యమైంది.కానీ ట్రంప్ సర్కారు దీన్ని అంగీకరించటం లేదు. అవి ఏం చేయాలో, చేయకూడదో నిర్దేశిస్తున్నారు. సాష్టాంగపడమంటున్నారు. అందుకు సిద్ధపడినా కనికరించటంలేదు. పేరుప్రఖ్యాతులున్న కొలంబియా విశ్వవిద్యాలయ దుఃస్థితే అందుకు ఉదాహరణ. ఆ క్యాంపస్‌లో కొంతకాలం క్రితం జరిగిన పాలస్తీనా అనుకూల ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులను గుర్తించి, వారి అరెస్టుకు సహకరించాలనటంతో మొదలుపెట్టి ప్రభుత్వం అనేక డిమాండ్లు పెట్టింది. మూడు డజన్లమంది 'ప్రత్యేక అధికారుల'ను తక్షణం నియమించడం అందులో ఒకటి. ఆ ప్రత్యేకాధికారులకు పాలస్తీనా అను కూల విద్యార్థులను గుర్తించి అవసరమైనప్పుడు అరెస్టుచేసే అధికారాలున్నాయి. విశ్వవిద్యాలయంలో ప్రాంతీయ అధ్యయనాల విభాగాన్ని పర్యవేక్షించే అధిపతిని నియమించాలన్న ప్రభుత్వ తాఖీ దును సైతం ఆమోదించింది. ఆ విభాగం సిలబస్‌ను నిశితంగా పరిశీలించి మార్పులు చేర్పులూ సూచిస్తుంది. ఇన్ని చేసినా ఆ విశ్వవిద్యాలయానికి విడుదల చేయాల్సిన 40 కోట్ల డాలర్ల నిధులనూ నిలిపివేసింది. విశ్వవిద్యాలయ తాత్కాలిక అధ్యక్షురాలు కత్రినా ఆర్మ్‌స్ట్రాంగ్ ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. తాను తీసుకుంటున్న చర్యలను నిరసించిన విశ్వ విద్యాలయ ఆచార్యులకు ఇవి చిన్న చిన్న సర్దుబాట్లు మాత్రమేనని కత్రినా వివరించారు. అయినా నిధుల విడుదల జాడ లేకపోవటంతో కొలంబియా యాజమాన్యం ఆమెకు ఉద్వాసన పలికింది.హార్వర్డ్ విశ్వవిద్యాలయం సంగతికే వస్తే, తిరుగుబాటుకు తక్షణ మూల్యం 220 కోట్ల డాలర్ల గ్రాంటు, 6 కోట్ల డాలర్ల కాంట్రాక్టులు నిలిచిపోవటం. ఇవిగాక పన్ను మినహాయింపులు కూడా ఆపేస్తామని సర్కారు బెదిరిస్తోంది. నిజానికి మొదటే ప్రధాన యూనివర్సిటీలన్నీ ప్రభుత్వ బెదిరింపులను ముక్తకంఠంతో నిరసించాల్సింది. కానీ ఇప్పటికి కూడా ఎవరికి వారు ట్రంప్ కంట్లో పడకుంటే చాలన్నట్టు ప్రవర్తిస్తున్నారు.ఇప్పటికీ చాలా సంస్థలు గోడమీది పిల్లివాటంగా ఉంటున్నాయి. విశ్వవిద్యాలయాలపై సర్కారువారి సంపూర్ణ పెత్తనాన్ని అంగీకరించాలన్నది ట్రంప్ ఆంతర్యం. యూదు వ్యతిరేకత, వివక్ష విధానాల అమలు వంటి ఆరోపణలన్నీ పైకి చెబుతున్న కారణాలు. దీన్ని ఎంత త్వరగా గ్రహిస్తే అమెరికా విశ్వవిద్యాలయాలకు అంత మంచిది. ఇన్నాళ్లూ తాము బోధించిన విలువల కోసం నిలబడితేనే వాటి గౌరవమర్యాదలు కాస్తయినా నిలబడతాయి.

## దేశంలోనే రోల్‌మోడల్‌గా 'భూ భారతి' చట్టం- మంత్రి పొంగులేటి

మొదటిపేజీ తరువాయి
ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేది" అని పొంగులేటి అన్నారు.

## 'వారిని సోషల్ బాయ్ కాట్ చేయాలి'

మొదటిపేజీ తరువాయి
(గురువారం) మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన రఘునందన్ రావు.. ' కేటీఆర్, హరీష్ రావు, కవితలు 14 నెలల నుంచి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనీ చేయలేదు.గతంలో కేంద్రం కొండా బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ ఇస్తే తెల్లారే భూమి, యునివర్సిటీ పేరు మారింది. కేసీఆర్ గవర్నమెంట్ రాగానే ఎందుకు HCU భూములు బదలాయించలేదు.2012 నాటి జిల్లా కలెక్టర్ CCLA కు రాసిన లేఖ ఆధారంగా బదలాయించాలి. ఆనాడు వారి అవసరాలకు అనుగుణంగా దాన్ని పక్కన పెట్టిన కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.ఎన్నో డాక్యుమెంట్స్ సేకరించి CEC సాధికారత కమిటీకి అందజేశా. సాధికారత కమిటీ చైర్మన్ సుప్రీంకోర్టు ముందు నన్ను వాదనలు వినిపిస్తారా అని అడిగారు. మేము రిఫర్ చేస్తాం వచ్చి వాదనలు వినిపించాలి అన్నారు. అవసరమైనప్పుడు పిలిస్తే వస్తా అని చెప్పా. HCU భూములు అంటూ ఆనాడు ప్రభుత్వం తెలుగులో రాసిన పంచనామా ఉంది. HCU భూములు కానప్పుడు ఆనాటి ప్రభుత్వం ఎందుకు పంచనామా చేసింది. గోపనపల్లిలో కేటాయించిన స్థలంలో వేర్వేరు సంస్థలు వచ్చాయి. ఇష్టారీతిన అమ్మాలని ప్రభుత్వం చూసింది. HCU భూములపై ఫైట్ చేసింది బీజేపీ' అని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి
ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు."సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసింది" అని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

- కడ్డీల రూపంలోకి దేవాలయ బంగారం
-వేయికిలోల బంగారాన్ని కరిగించి డిపాజిట్

తమిళనాడులోని వివిధ ఆలయాలకు చెందిన బంగారాన్ని ప్రభుత్వం కడ్డీల రూపంలోకి మార్చింది. దీనిని ఆయా బ్యాంకుల్లో నిల్వ చేశారు. 21 ఆలయాలకు భక్తులు సమర్పించిన, నిరుపయోగంగా ఉన్న 1,000 కిలోలకు పైగా బంగారు వస్తువులను కరిగించినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. వాటిని 24 క్యారట్ల కడ్డీలుగా మార్చి బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు- తెలిపింది. తద్వారా ఏటా రూ.17.81 కోట్లు వడ్డీ రూపంలో ఆదాయం వస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. పెట్టుబడి ద్వారా వచ్చే వడ్డీని సంబంధిత ఆలయాల అభివృద్ధికే వినియోగిస్తామని తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది. హిందూ , దేవాదాయ శాఖకు సంబంధించిన ఓ విధానపర పత్రాన్ని మంత్రి శేఖర్ బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు ఒకరు చొప్పున ముగ్గురు రిటైర్డ్ న్యాయమూర్తులతో కమిటీలను ఏర్పాటు- చేశామన్నారు. తిరుచ్చిరాపల్లి జిల్లాలోని మరియమ్మన్ ఆలయం నుంచి గరిష్ఠంగా 424 కేజీల బంగారం వచ్చినట్లు- ప్రభుత్వం వెల్లడించింది. హెచ్ఆర్‌సీఈ శాఖ నియంత్రణలో ఉన్న ఆలయాల్లో నిరుపయోగంగా ఉన్న వెండి వస్తువులను కూడా కరిగించేందుకు అనుమతి ఇచ్చామని తెలిపింది. నిరుపయోగంగా ఉన్న వెండి, బంగారాలతో వడ్డీ ద్వారా ఆదాయం సమకూర్చాలన్నదే తమ లక్ష్యమని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఆలయాల అభివృద్ధికి అవకాశం ఏర్పడనుందని పేర్కొంది.

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్

తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక ప్రక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక ప్రక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## తార్నాక జంక్షన్‌లో నేటి నుచి రాకపోకలు యూటర్న్‌లు ఎత్తేసిన ట్రాఫిక్ పోలీసులు

గత కొన్ని రోజులుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. తార్నాక జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిటీ ట్రాఫిక్ పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వైపు నుంచి లాలాపేట్ వైపు వాహనాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారంనుంచి మే 2 వరకు ట్రయల్ రన్ నిర్వహించ నున్నారు. మొత్తం 15 రోజుల ట్రయల్ రన్ అనంతరం.. శాశ్వతంగా ఆ జంక్షన్‌ను వినియోగంలోకి తీసుకురానున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం తార్నాక జంక్షన్ క్లోజ్ చేసి ఉండటం వల్ల ఉస్మానియా వర్శిటీ, లాలాపేట మధ్య నేరుగా రాకపోకలు సాగించే వీలు లేకుండా పోయింది. వర్శిటీ నుంచి లాలాపేట వెళ్లాలంటే తార్నాక జంక్షన్ నుంచి మెట్టగూడ వైపు ముందుకు వెళ్లి యూ టర్న్ తీసుకోవాల్సి వస్తోంది. అలాగే.. లాలాపేట్ నుంచి వర్శిటీ వైపు రావాలంటే తార్నాక జంక్షన్ నుంచి హబ్సిగూడ వైపు ముందుకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వస్తోంది. దీంతో సమయంతో పాటు ఇంధనం కూడా వృథా కావడంతో ప్రయాణికులు నిరసలను తెలిపారు. ఇప్పటికే పెట్రోల్ ధరలు సెంచరీ దాటి చుక్కలు చూపిస్తుండగా.. ఈ యూటర్న్‌లు వాహనదారులుగా ఇబ్బందిగా మారాయి. ఈ నేపథ్యంలో తార్నాక జంక్షన్‌ను తెరవాలని గతకొద్ది రోజులుగా వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ట్రాఫిక్ పోలీసులు.. మళ్లీ జంక్షన్‌ను రీ ఓపెన్ చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో తార్నాక ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో కూడా ఇలాంటి పరిస్థితి ఉంది. దీనిని కూడా పునరుద్ధరించాలని కోరుతున్నారు.

## కంచె గచ్చబౌలి భూములను కాపాడాం

**బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు**
**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## తిరుమల పవిత్రతకు అపచారం చేసిన వైకాపా

తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేసేందుకు వైకాపా నాయకులు కంకణం కట్టుకున్నారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. గతంలో చేసిన పాపం ఇంకా వారిని వెన్నాడుతోంటే..గోశాల వ్యవహారంతో తప్పిదం కప్పిపుచ్చుకోవాలన్న నాటకాలకు తెరతీసారని మండిపడ్డారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆనం.. వైకాపా నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. తితిదే పాలకవర్గాన్ని అవమానిస్తూ దూషించడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు ఇవ్వడం మానేసి బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. తిరుమల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 17**
బాన్సువాడ పట్టణంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బేతాళ స్వామి జాతర సందర్భంగా ప్రజలకు మంచినీటి సౌకర్యం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఫ్రెండ్స్ యూత్ సభ్యుల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, మంజూర్, దామోదర్,అశోక్, అరవింద్, సుధాకర్, నరేందర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి.



**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 17..**
బోధన్ కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కోటగిరి మండలం రానంపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శాంత బోధన్ సబ్ కలెక్టర్ కు కార్మిక శాఖ అధికారి వ్యవహార శైలిపై ఫిర్యాదు చేశారు. శాంత భర్త పేరుపై వీరేశం లేబర్ కార్డు కలిగి ఉన్నారు.కుమార్తె వివాహం కావడంతో కార్మిక శాఖ అందించే సహాయం కోసం శాంతి కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తు చేసుకుని పదమూడు నెలల గడిచినప్పటికీ కార్మిక శాఖ అధికారి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారి వ్యవహార శైలి పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐఎస్ బి విద్యార్థి సంఘం నాయకులు నాగరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు ను సత్కరించిన ఆర్యవైశ్యులు...





**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 17..**
బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన బల్లెవర్ రాములు, ఎస్ఐ గా పదోన్నతి పొందిన కొత్త రవీందర్ లను ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి చిదుర ప్రదీప్ గుప్త, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు వాసర గంగాధర్, ఉమ్మడి జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు కొత్త రాజేశ్వర్, బోధన్ కొత్త బస్టాండ్ వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి బంధం సత్యనారాయణ, శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు గంజి వెంకటేశం, కోశాధికారి పబ్బ మురళి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు పార్శి శ్రీదర్, మాసెట్టి నర్సయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు...



**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 17..**
బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని బోధన్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము శరత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తూము శరత్ రెడ్డి ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల అధ్యక్షులు ముబిన్ ఖాన్, బోధన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యగ్నేష్ గంగోని, సీనియర్ నాయకులు గుండేటి రాములు తదితరులు ఉన్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు దాడులు...

**- సీపీ ఆదేశాలతో విస్తృత స్థాయిలో దాడులు..**



**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 17..**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ డివిజన్ పోలీసులు అక్రమ వడ్డీ వ్యాపారులపై గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ సైతం లేకుండా అనేక మంది అక్రమంగా ఫైనాన్స్ లను ఏర్పాటు చేసి అక్రమ వడ్డీ దందా నిర్వహిస్తున్నారని ఫిర్యాదుల మేరకు ఈ దాడులు జరిపారు. సామాన్య, పేద కుటుంబాలకు చెందిన వారి అవసరాలను ఆసరాగా చేసుకొని ఫైనాన్స్ పేరుతో వారి వద్ద నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురిచేస్తున అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య హెచ్చరించారు.

## మైనర్లు వాహనాలు నడపరాదు...



**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 17...**
మైనర్లు వాహనాలు నడపరాదని, నడిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని పట్టణ ఎస్.హెచ్.ఓ వెంకటనారాయణ పేర్కొన్నారు. గురువారం బోధన్ పట్టణంలో వాహనం నడుపుతున్న మైనర్ బాలుని పట్టణ ఎస్ఐ భాస్కరా చారి, ట్రాఫిక్ ఏ ఎస్ఐ లు పట్టుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్బంగా ఆయన హెచ్చరించారు.

## ఆటో సైడ్ సీట్లు తొలగించిన ట్రాఫిక్ సిబ్బంది...




**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 17..**
బోధన్ పట్టణంలో తిరుగుతున్న ఆటో లలో ఉన్న సైడ్ సీట్లను ట్రాఫిక్ సిబ్బంది తొలగించారు. గురువారం ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ ఆధ్వర్యంలో ఆటో లను తనిఖీ చేపట్టారు. ఆటో డ్రైవర్ సీటు పక్కనున్న సీట్లను తొలగించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిఐ అన్నారు.

## శివాజీ విగ్రహానికి అడ్డంగా ఉన్న బట్టను తొలగించాలని మంత్రికి వినతి




**కబురు న్యూస్,ఏర్గట్ల,ఏప్రిల్ 17 :**
మండల కేంద్రం మోర్తాడ్లోని ప్రజానిలయంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణరావుకి ఏర్గట్లలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన జరిగినందున తగిన అనుమతి ఇప్పించి,విగ్రహంపైన అడ్డంగా ఉన్న బట్టను తొలిగించాలని గ్రామ యూత్ సంఘాల సమాఖ్య తరపున ఏర్గట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ వినతి పత్రం అందచేసినట్లు వారు తెలిపారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం...



**కబురు న్యూస్,బోధన్ ఏప్రిల్ 17..**
బోధన్ పట్టణంలోని ద్యాకంగల్లిలో గల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. గురువారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లోకేశ్వరి, పార్వతి, స్వరూప రాణి, ఇందిరా లు పోషకాహారం గురించి, పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, చిరుధాన్యాలు,పాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆకుకూరలు, చిరు ధాన్యాలను తినడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. పిల్లలకి బయట జంక్ ఫుడ్ పెట్టొద్దని ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం మాత్రమే పెట్టాలని సూచించారు.

## దేశంలో కాంగ్రెస్ ఎదుగుదల చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు.... కార్పొరేషన్ చైర్మన్



**కబురు న్యూస్ బాన్సువాడ ఏప్రిల్ 17**
దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కేంద్ర ప్రభుత్వం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పై నేషనల్ హెరాల్డ్ అక్రమ కేసులు నమోదు చేయడం అన్యాయమని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నార్ల సురేష్ గుప్తా,అలిబిన్ అబ్దుల్లా, నాయకులు గురువినయ్, ఎజాస్, అజీమ్, జహీర్, రహీస్, నరసన్న చారి, రేంజర్ల సాయిలు, అందే రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నను చంపిన కేసులో తమ్మునికి జీవిత కారాగార శిక్ష...

**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 17..**
అన్న ను చంపిన కేసులో తమ్ముడు జీవిత ఖైదుకు గురయ్యాడు. వివరాల ప్రకారం తన అన్న ను హత్య చేసిన కేసులో నిజామాబాద్ జిల్లా పోతంగల్ గ్రామానికి చెందిన దిమ్మల వార్ విఠల్ కు జీవిత కారాగార శిక్ష విధిస్తూ గురువారం బోధన్ 5వ అడిషనల్ సెషన్స్ జడ్జ్ రవికుమార్ తీర్పు వెల్లడించారు. 2014వ సంవత్సరంలో కోటగిరి పోలీస్ స్టేషన్ లో నమోదైనా హత్య కేసుని రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన జయేష్ రెడ్డి విచారణ జరిపి కోర్టు నందు ప్రొడ్యూస్ చేయగా నిందితుడికి జీవిత కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధించారు. జరిమానా కట్టని పక్షంలో మరో ఏడాది జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఇట్టి కేసులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్ రావు వాదనలు వినిపించారు.

## మౌలిక వసతులు కల్పించాలి...



**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 17..**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి,మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విఠల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని పాండుఫారం, ఆటోనగర్, బెల్లాల్ ప్రాంతాలలో పేద ప్రజలకు ఇండ్ల స్థలాలను, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు ఆ కాలనీలలో రోడ్లు, మురికినీటి కాలువలు తాగునీటి వసతులు, కరెంటు సదుపాయాలు కల్పించలేదని అన్నారు. ఈ కాలనీలు ఏర్పడి 20 నుంచి 30 ఏళ్లైనా మౌలిక వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తానని పది సంవత్సరాలుగా మోసం చేసిందన్నారు. ప్రజాపాలనతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా గత ప్రభుత్వము వలె కాలయాపన చేయడం సరికాదన్నారు. వెంటనే అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేద ప్రజలకు పంచాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని దినాలను 200 రోజులకు పెంచి కూలీ రెట్లను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏరియా కమిటీ సభ్యులు గంగాధర్, పట్టణ కమిటీ సభ్యులు గోపి, ప్రభాస్ దత్తు, తాహీర బేగం, పోచమ్మ, రాజవ్వ, తిప్పమ్మ, బాలమణి కోట సావిత్రి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు శరత్ రెడ్డిని సత్కరించిన వీడీసీ సభ్యులు...



**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 17..**
బోధన్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డిని వీడీసీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తూము శరత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వీడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి ఆధ్వర్యంలో వీడీసీ సభ్యులు పట్టణంలోని శరత్ రెడ్డి నివాసంలో ఆయన ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి శ్రీను, సహాయ కార్యదర్శులు సంగ్రామ్, పోశెట్టి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిట్ల సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్,నాయకులు రాములు, విష్ణువర్ధన్, వైద్య తదితరులు ఉన్నారు.

# న్యాయవాదుల సహకారం వెలకట్టలేనిది

## వీడ్కోలు సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల...




-వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సునీతా కుంచాల..



-సన్మానిస్తున్న న్యాయవాది టక్కర్ హన్మంత్ రెడ్డి..



-సన్మానంతో పాటు మెమంటోని అందజేస్తున్న న్యాయవాదులు..

**కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,ఏప్రిల్ 17 :**

మూడున్నరేళ్ళ పదవి కాలంలో న్యాయాన్ని న్యాయార్థులకు అందించడంలో న్యాయవాదుల సహకారం వెలకట్టలేనిదని బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి,ప్రధాన కార్యదర్శి మానిక్ రాజుల ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు.న్యాయవాదులు న్యాయమూర్తుల ఉమ్మడి లక్ష్యం కక్షిదారులకు కాలానుగుణంగా న్యాయసేవలు త్వరితగతిన అందించడమేనని ఆమె పేర్కొన్నారు.న్యాయసేవల లక్ష్య సాధనలో అన్ని అడుగులు అటువైపే పడ్డాయని ఆమె వివరించారు.సివిల్,క్రిమినల్ కేసులను పరిష్కరించేంత వరకు న్యాయమూర్తులుగా,న్యాయవాదులుగా సమిష్టిగా శ్రమించామని జడ్జి సునీత అన్నారు.సమిష్టి కార్యసాధనలో జిల్లా న్యాయవ్యవస్థ సఫీలికృతం అయిందని,అయిన ఇంకెంతో చేయాల్సింది ఉన్నదని ఆమె అన్నారు.జిల్లా న్యాయసేవ అధికార సంస్థ దైనందిన విధులలో జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటు మరువలేనిదని తెలిపారు.వేలాదిమంది మహిళలకు,బాలికలకు ఆత్మరక్షణ కోసం ఇప్పించిన త్రైక్వాండో శిక్షణ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకోవడం నిజామాబాద్ మహిళలోకపు చైతన్యశీలికి దక్కిన అరుదైన గౌరవం అని ఆమె అభివర్ణించారు. న్యాయసేవ సంస్థ కార్యక్రమాల విజయవంతంలో నిజామాబాద్ పౌరసమాజం,సంపూర్ణంగా సహకరించి ముందుండి నడిపించాయని ఆమె తెలిపారు.సమాజంలోని ప్రజా సమూహాలు అన్ని కలిసి ప్రజా న్యాయపీఠాలు (లోక్ అదాలత్ లు)విజయవంతం కావడానికి చేసిన తోడ్పాటు తోడు,నీడల నిలిచాయని జడ్జి సునీత అన్నారు. అనంతరం మెమెంటో,శాలువతో బదిలీపై వెళుతున్న జిల్లాజడ్జి సునీతకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి,బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు,తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్,బార్ ఉపాధ్యక్షులు దిలీప్,సురేష్,సంయుక్త కార్యదర్శి ఝాన్సీరాణి,కోశాధికారి నారాయణ దాసు,లైబ్రరీ కార్యదర్శి శ్రీమాన్,న్యాయవాదులు రమాదేవి,ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్,ఆకుల రమేశ్,కృపాకర్ రెడ్డి,జగదీశ్వర్ రావు,కిరణ్ కుమార్ గౌడ్,మాజీ పిపి మధుసూదన్ రావు,టక్కర్ హన్మంత్ రెడ్డి,అజార్ కిషన్ రావు,వి.భాస్కర్,పరుచూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి






**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, ఏప్రిల్ 17 :**
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ భవనంను మాజీ మంత్రి, బోదన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.గురువారం ఉదయం నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల పెన్షనర్స్ సినీయర్ సిటిజన్స్ భవనంను సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.అంతకు ముందు అసోసియేషన్ భాధ్యులు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి స్వాగతం పలికారు.ఈ సంధర్బంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్ సినీయర్ సిటిజన్స్ యోగ క్షేమాలకు ప్రభుత్వం ప్రాధన్యత ఇస్తుందని అన్నారు.ఈ సందర్బంగా అసోసియేషన్ బాధ్యులు ఇచ్చిన వినతుల పరిష్కారంకు పాటుపడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు రాంమోహన్ రావుతో రిటైర్డ్ ఉద్యోగులు ఉన్నారు.

# జీజీహెచ్ ను సందర్శించిన డీ.ఎం.ఈ

- సౌకర్యాల కల్పనపై కలెక్టర్ తో చర్చించిన అధికారులు
- ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు





**కబురు న్యూస్,నిజామాబాద్ జీజీహెచ్,ఏప్రిల్ 17 :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని డీ.ఎం.ఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర కుమార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించింది.డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆసుపత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను,రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి క్షేత్ర పర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు.నిజామాబాద్ జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీ.ఎం.ఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్ ను సందర్శించిందని అధికారులు వెల్లడించారు.సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్ లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తుండడం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీ.ఎం.ఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు.ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు, అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ సలహాదారు సమీక్షలో ప్రస్తావిస్తూ ప్రత్యేక చొరవ చూపారు.వీరి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికారుల బృందం గురువారం జీజీహెచ్ లో వివిధ విభాగాలను సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు.మరమ్మతు పనుల కోసం మంజూరైన నిధులు, వాటిని వెచ్చిస్తూ చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల గురించి కూడా వివరాలు సేకరించారు.ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉన్న వాటి గురించి,ఆసుపత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ తో చర్చించారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిఎంఇ



**కబురు న్యూస్,నిజామాబాద్ జీజీహెచ్,ఏప్రిల్ 17 :**
నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ జనరల్ ఆసుపత్రిని డిఎంఇ ప్రో. డాక్టర్ నరేంద్ర కుమార్ సంధర్శించారు.జిజిహెచ్ లో గురువారం ఉదయం డిఎంఇతో పాటు టిజి ఎంఎస్ఐడిసి చీఫ్ ఇంజనీర్ దేవేందర్ ల అధ్వర్యంలోని టీం సంధర్శించారు.డిసెంబర్ లో జిల్లా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోధర రాజనర్సింహ పర్యటన సంధర్బంగా మరమ్మత్తుల అంశంపై పరిశీలన చేయాలని అదేశించారు.750 పడకల ఆసుపత్రిలో మరమ్మత్తుల కోసం రూ.3 కోట్ల నిధుల వరకు విడుదలయినట్టు తెలిసింది.అందులో బాగంగా డిఎంఇతో పాటు చీఫ్ ఇంజనీర్ లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించుటకు పర్యటించారు.డిఎంఇ అధికారులతో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో పాటు ప్రిన్సిపాల్ శివ కుమార్,వైద్యులు నాగమోహన్, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజు,అధికారులు ఉన్నారు.

# ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో మోడి దిష్టిబొమ్మ దగ్ధం

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 17 :**
కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ,ఎంపీ రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఈడీ కేసులు పెట్టి చార్జిషీట్ నమోదు చేసినందుకు నిరసనగా గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజు మాట్లాడుతూ,కేంద్రంలో మోడీ ప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటూ వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ పరిపాలన చేస్తున్నాడని అన్నారు.అదేవిధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,నల్లధనాన్ని బయటకు తీసి ప్రతి పేద వాడిని ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశాడని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నాడని వీటన్నింటి పైన రాహుల్ గాంధీ ప్రజాక్షేత్రంలో గానీ పార్లమెంటులో గాని ఎల్లప్పుడు బిజెపిని ప్రశ్నిస్తూనే ఉన్నాడని అన్నారు. కుట్రపూరితంగా రాహుల్ గాంధీ ప్రశ్నించే గొంతుకను కట్టివేయాలని అక్రమంగా ఈడీ కేసులు పెట్టించి చార్జిషీట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇది కేవలం బిజెపి కుట్రపూరిత చర్యకు నిదర్శనమని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం ఒకపక్క రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తూనే మరో ప్రక్క పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానించిందని అన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ ఏ చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన అన్నారు. బిజెపి చేస్తున్న అప్రజా స్వామిక పనుల వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో సీట్లు తగ్గాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఓటమిపాలు అవ్వడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రధానిగా రాహుల్ గాంధీ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తారని,బిజెపి చేస్తున్న కుట్రపూరిత చర్యలు ఇకనైనా మానుకోవాలని లేని పక్షాన దేశ ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని వేణు రాజేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్,మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షులు రేవతి, ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్,మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పూల ఉష, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బింగి మధుసూదన్,డిసిసి డెలిగేట్ లవంగ ప్రమోద్,రాజ్ గగన్,కౌశిక్,హరీష్,మలేక బేగం,ఆదే ప్రవీణ్ కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బదిలీపై వెళ్తున్న జిల్లా జడ్జికి వీడ్కోలు పలికిన కలెక్టర్



**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,ఏప్రిల్ 17 :**
నిజామాబాద్ జిల్లా జడ్జిగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం సాయంత్రం జిల్లా కోర్టు భవన సముదాయంలోని ఛాంబర్ లో జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్,ఆమెకు పూల బొకేను అందించి,జ్ఞాపికను బహూకరించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తావిస్తూ అభినందనలు తెలియజేశారు.సామాజిక సేవా కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున విశేష తోడ్పాటును అందించారని సెషన్స్ జడ్జి సునీత కుంచాల కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి 'భూ భారతి' చట్టం దోహదం

**- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...**







**కబురు న్యూస్,నిజామాబాద్ ఏర్గట్ల, ఏప్రిల్ 17 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలతో పాటు, ఏర్గట్ల మండలం బట్టాపూర్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మే మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు.భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ప్రభుత్వం ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు.భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర,మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు.ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని,ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని,ఇప్పుడు ఆర్డీఓ,కలెక్టర్,సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు.కాగా,భూ సమస్యలు,లోటుపాట్ల సవరణ వంటి వాటి కోసం రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై సలహాలు సూచనలు చేయవచ్చని అన్నారు.ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు వీధి రౌడిల ప్రవర్తిస్తున్నారు

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ సూర్యనారాయణ...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,ఏప్రిల్ 17 :**
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ చేసిన అనుచిత



వ్యాఖ్యలను నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు.నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా,రాహుల్ గాంధీ పేర్లు చార్జ్షీట్లో చేర్చడంతో కాంగ్రెస్ నిరసన చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమక్షంలోనే కిషన్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం దారుణం అని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణలకు కేరాఫ్ అడ్రస్ అని నిజాలు బయటపడుతుంటే భరించలేని కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీల ప్రవర్తిస్తూ బిజెపి నాయకులపై,మోదీ లపై అశ్లీల పదజాలంతో దుషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కాంగ్రెస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు.వీధి గుండాలు వ్యవహరించినట్లు వ్యవహరిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గతంలో బండి సంజయ్ ,ఆర్ఎస్ఎస్ నాయకులపై కూడా బెదిరింపులకు పాల్పడటం కాంగ్రెస్ గుండా రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.అంజన్ కుమార్ యాదవ్,అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేసారు.

## విశ్రాంత ఉద్యోగులు సమాజసేవలో భాగస్వాములు కావాలి

**- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...**




**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,,ఏప్రిల్ 17 :**
కేంద్ర,రాష్ట్ర శాఖలలో పని చేసి పదవి విరమణ పొందిన సీనియర్ సిటిజన్స్ అందరు వారి అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు.గురువారం నగరంలోని సుభాష్ నగర్ లోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ వారి నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు గుర్నాల సరోజినమ్మ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.వారు చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, ఇతర సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,అలాగే విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కొరకు యోగ కేంద్రం,లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు సమాకూర్చేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం భవనం ఉపయోగనికి ధన్ పాల్ లక్ష్మి, భాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా వంద కుర్చీలు అందచేశారు.ఈ సందర్బంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎమ్మెల్యే సన్మానించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్,డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరీ దశరథ్,మహిళా శిశు సంక్షేమ,వయో వృద్ధుల శాఖ జిల్లా అధికారిణి రసూల్ భీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్ పెన్స్ నర్స్ అసోసియేషన్ సభ్యులు కృష్ణా మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు

**- సీపీ ఆదేశాలతో విస్తృత స్థాయిలో దాడులు...**

**కబురు న్యూస్,బోధన్,ఏప్రిల్ 17 :**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ డివిజన్ పోలీసులు అక్రమ వడ్డీ వ్యాపారులపై గురువారం తెల్లవారుజామున



ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా, రిజిస్ట్రేషన్ సైతం లేకుండా అనేక మంది అక్రమంగా ఫైనాన్స్ లను ఏర్పాటు చేసి అక్రమ వడ్డీ దందా నిర్వహిస్తున్నారని ఫిర్యాదుల మేరకు ఈ దాడులు జరిపారు. సామాన్య, పేద కుటుంబాలకు చెందిన వారి అవసరాలను ఆసరాగా చేసుకొని ఫైనాన్స్ పేరుతో వారి వద్ద నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురిచేస్తున్న అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య హెచ్చరించారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఏడుగురికి జైలు శిక్ష



**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,ఏప్రిల్ 17 :**
మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురికి జైలు శిక్ష విధించగా , ఐదుగురికి జరిమానా విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ తీర్పు చెప్పారు. ట్రాఫిక్ ఏసిపి టి నారాయణ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మద్యం తాగి పట్టుబడిన 12 మందికి గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఒకరి ఒక రోజు జైలు శిక్ష విధించగా మరో నలుగురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించారు. మిగితా ఐదు మందికి రూ.8500 జరిమానా విధించారు.

## జీడీకే 1 సిఎస్పిలో టీబీజీకేఎస్ ఫిట్ సెక్రెటరీ పరిచయ కార్యక్రమం



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 17:**
ఆర్జీ వన్ పరిధిలో జీడికే వన్ సిఎస్పి సెక్రటరీ, కమిటి పరిచయ కార్యక్రమం సీఎస్పీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీగా ఎన్నికైన పుప్పాల రవీందర్ ని ఇంచార్జ్ హెచ్ఓడీ హరీష్ కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా టీబీజీకేఎస్ యూనియన్ ముందుండి పోరాడుతుందని, గత పది సంవత్సరాల్లో కార్మికులకు అనేక హక్కుల సాధించిందని, ఇప్పుడు కూడా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ జాయింట్ సెక్రెటరీ చెల్పూరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, మీస రాజు, ఉప్పులేటి తిరుపతి, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, కొప్పుల శ్రావణ్, మీస రాజు, భాస్కర్, తొగరి నరేష్, దేవేందర్ ,ప్రసాద్, రాజ్ కుమార్, శ్రీనివాసరెడ్డి, అనురాజ్, మల్లారెడ్డి విక్రమ్, సాధిక్ అలీ, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు...

**– శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**





**కబురు న్యూస్, ఇల్లందకుంట ఏప్రిల్ 17:**
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట కరీంనగర్ జిల్లా అపర భద్రాద్రిగా పిలిచే ఈ క్షేత్రంలో 2025 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల ఏప్రిల్ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు అంటే 13 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ 13 రోజులు కార్యక్రమాల్లో వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషం. ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు పెద్ద వ్రతం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగిందిభక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ మరియు ధర్మకర్తల మండలి తరఫున అన్ని ఏర్పాట్లు చేసాం. ధర్మకర్తల మండలి దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామ్. మాకు సహకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది,వారికి వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉత్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మండల ప్రజలకు దేవస్థానం యొక్క అధికారుల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు మా ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మలేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# దేశానికి యువతే సంపద, శక్తి,రక్షణ



**– ఎన్వైపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నవేణి యాదవ రాజు**

**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 17:**
షహీద్ సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురుదేవ్, సుఖ దేవుల 94వ వర్ధంతి పురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో జరిగిన రక్తదాన మహోత్సవ శిబిరాలలో తెలంగాణలో 33 జిల్లాలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 15 వేల మంది యువతతో రక్తదానం చేయించడం జరిగిందనీ ఎన్వైపీ రాష్ట్ర అధ్యక్షులు కన్నవేణి యాదవ రాజు తెలిపారు. కార్యక్రమము మార్చి 16వ తేదీన మహబూబ్నగర్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ నటరాజ్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రారంభించబడి ఏప్రిల్ 16న కార్యక్రమాన్ని గోదావరిఖనిలో ముగించడం జరిగినదనీ తెలిపారు. కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడా తమ వంతు సామాజిక బాధ్యతగా స్వీకరించి పూర్తిగా మద్దతు ప్రకటించి యువతను ధన్యవాదాలు తెలిపారు. ఇందులో పాల్గొన్న ప్రతి వ్యక్తికి కూడా ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగిందనీ, ప్రముఖుల చేతుల మీదుగా ఆర్గనైజేషన్కు సెప్టెంబర్ లో జరిగే ఢిల్లీ కార్యక్రమాల్లో అంతర్జాతీయ లాక్ సేవ అవార్డు, బుక్కవోలు రికార్డ్ లండన్ ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు.

# రైతు సోదరుల సంక్షేమమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**– జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**





**కబురు న్యూస్, జమ్మికుంట ఏప్రిల్ 17:**
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల పాలనలో రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని చెప్పక తప్పదు అన్నారు సన్నపు వడ్లు ఒక క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఎరువులు విత్తనాలు ఇచ్చిందన్నారు మార్కెట్ కు వడ్లను తీసుకువచ్చే రైతు సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎండ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం బార్దన్ సంచులు టెంట్లు తాటిపత్రిలు మంచినీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు మార్కెట్ కు తీసుకువచ్చే వడ్లు 41 కిలో కన్నా ఎక్కువ తీసుకుంటే రైతులచ్చి తమ ఫిర్యాదు చేస్తే సహకార సంఘాల సెంటర్స్ మరియు ఐకెపి సెంటర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు రైతు సోదరులు మార్కెట్ తీసుకువచ్చే సరుకును మంచిగా ఆరబెట్టి తీసుకువచ్చి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులు దళారులను నమ్మి ప్రైవేటుకు వ్యాపారస్తులకు నమ్మి మోసపోవద్దన్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ మల్లేశం గ్రేట్ టు సెక్రెటరీ రాజు జమ్మికుంట మండల రెవిన్యూ ఆర్ ఐ గడ్డం శంకర్ జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సీఈవో రవీందర్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి జమ్మికుంట మండల అర్హిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎగ్గెటి సదానందం మహమ్మద్ రషీద్ పాషా, కందాల తిరుపతి, దిడ్డి శ్యాం కుమార్, నల్లగోని సతీష్ గౌడ్ శ్రీపాల్ రెడ్డి మాదాసి సునీల్ ఎన్ రాజేశ్వర్ రావు టి శ్రీనివాస్ ఎం సురేష్ గడ్డం దీక్షిత్ ఎం శ్రీనివాస్ రెడ్డి మరియు నాయకులు కనపర్తి లింగారావు అంబాల రాజు బండారి ప్రశాంత్ మాజీ కౌన్సిలర్ పొనగంటి

# రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**– హాజరు కానున్న వాస్తవ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి**

**కబురు న్యూస్, సంగారెడ్డి ఏప్రిల్ 17:**
సంగారెడ్డి జిల్లా ఆందోలు నియోజకవర్గం రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్, నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఇందుకోసం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం అధికారిక ప్రకటన ద్వారా తెలిపారు.

# కార్మికుల పెండింగ్ జీతలకు మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా.

**– హాస్పిటల్ సూపరింటెండెంట్ పెండింగ్ జీతాల కోసం ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోలేదు.**
**– కార్మికుల జీతలకు మూడు కోట్లు చెక్ ఇచ్చిన ఉపయోగం లేకుంటే ఉంది.**
**– బండారి శేఖర్ గౌరవ అధ్యక్షులు**



**కబురు న్యూస్, కరీంనగర్ ఏప్రిల్ 17:**
కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ జీతలకు డిఎమ్ఈ హైదరాబాద్ వారు మూడు కోట్లు చెక్ రిలీజ్ చేసిన ఇంకా పెండింగ్ లో ఉండటం ఏమిటని ప్రశ్నించారు. మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా అని ప్రశ్నించారు. అట్లా అయితే కార్మికులం అందరం కలసి బిచ్చమెత్తి ఇస్తామని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వీరారెడ్డి కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు గత వారం క్రితం సమ్మె విరమించినము, కానీ పెండింగ్ జీతాలు ఇవ్వడంలో అధికారులు విఫలమైనరాని విమర్శించారు. కార్మికులు అంటేనే అధికారులు, ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. మూడు నెలలు జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. చేసిన పనికి జీతం ఇవ్వాలని ధర్నా చేస్తే అధికారులు కార్మికుల వద్దకు వచ్చి బెదిరిస్తున్నారని వాపోయారు. వరంగల్ నుండి లేదా కూలీలను తెచ్చి హాస్పటల్లో పనిచేపిస్తామని వారికీ రోజుకు 500/–లు ఇస్తామని ప్రభుత్వ హాస్పటల్ అధికారులు బెదిరింపులు చేస్తున్నారని అన్నారు. అవే డబ్బులు కార్మికులకు ఇస్తే చేస్తారు అంటే ఇవ్వమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతాల కోసం డిఎమ్ఈ హైదరాబాద్వారు 3కోట్ల చెక్ ఇచ్చిన ఫైనాన్స్ నుండి అప్రూవల్ రాలేదని కోర్రిలు పెడుతున్నారనీ అన్నారు. కార్మికుల జీతాల బడ్జెట్ కూడా ప్రభుత్వ ప్రభుత్వానికి 10 శాతం కమిషన్ ఇవ్వాళా అని ప్రశ్నించారు. పెండింగ్ జీతాలు వచ్చే వరకు విధులు బహిష్కరించి ధర్నా చేస్తామని అన్నారు. ప్రభుత్వాన్ని గొంతమ్మ కోరికలు కోరడం లేదని కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రతినెల 5వ తేదీలోపు కార్మికులకు జీతాలు చెల్లించాలి. కార్మికులచే టాయిలెట్స్, బాత్రూమ్స్ క్లీనింగ్ చేయించకూడదని, దీనికోసం ప్రత్యేక స్కావెంజర్ను నియమించాలని. కార్మికులకు గుర్తింపు కార్డులు, రెండు జతల బట్టలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శిలు పి. అరుణ్, టి. కళావతి, , నాయకులు సుమన్ , మహేష్, మౌనిక, రాజయ్య, రజిత, అరుణ కార్మికులందరు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



**– మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య**

**కబురు న్యూస్,–హుజురాబాద్ ఏప్రిల్ 17:**
ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య సూచించారు. గురువారం మామిళ్ల వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కాకతీయ కాలనీ లో మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రతి గురువారం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తగు సూచనలు చేశారు. అనంతరం వైద్యురాలు జేరిన క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. టీబీ మూడు వారాలపాటు దగ్గు జ్వరము అలసటగా ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలోకి వెళ్లి పరీక్షలు చేసుకోవలన్నారు. ఒకవేళ టీబి నిర్ధారణ అయితే హాస్పిటల్లో ప్రతినెల ఉచితంగా మందులు ఇస్తారని, క్రమం తప్పకుండా ప్రతిరోజు డాక్టర్లు చెప్పినట్టుగా మందులు వాడినట్లయితే ఆరు నెలల్లో మనకు తగ్గుతుందన్నారు. టీబి నుండి విముక్తి చెంది సెవ్ ఇండియాగా సాధించుకున్న వారము అవుతామని ప్రతి ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని అర్థం చేసుకొని సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గీతాంజలి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యాసంస్థలో ఏఐపై అవగాహన సదస్సు



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 17:**
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థలో బుధవారం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ టెక్నాలజీ)పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి, ఈడోస్ ఎగ్జిక్యూటివ్ ఏ.రమేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యలో మార్పు అంటే అది కృష్ణవేణికే సాధ్యం అనే నినాదంతో విద్యార్థులలో విద్యతోపాటు జ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు ద్వారా నేర్పించుటకై పెద్దపల్లి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కృష్ణవేణి పాఠశాలలో రాబోవు సంవత్సరంలో ఏఐ టెక్నాలజీని ప్రారంభిస్తున్నామని సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగినది. ఈ టెక్నాలజీ ద్వారా పిల్లలకు చాలా సులువుగా అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, రామకృష్ణ, సత్యనారాయణ, శైలజ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం రూపకల్పన.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం:**
**- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ కు భూమి పట్టం తప్పనిసరి:**
**- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం:**
**- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు:**
**- భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక:**
**- భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు:**
**- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్:**

**కబురు న్యూస్,పెద్దపల్లి జిల్లా అంతర్గాం ఏప్రిల్ 17:**
భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణ పల్లి రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ



అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..... భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు.భూ సమస్యలపై



అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.
ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు.



భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.
భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.
పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ,



రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.
వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం ,తనకా, బదిలీ, బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు.
వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటు అడుగాలి

**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 17:**
ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడుగాలనీ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో



గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం చేతకాని కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో జై బాపు, జై బీమ్, జై సమ్విదాన్ అంటూ రాజ్యాంగ పరిరక్షణ అంటూ ప్రజలను మోసం చేయడానికి బయలు దేరారని ఎద్దేవా చేశారు. 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీయే ఈ దేశాన్ని పాలించినప్పుడు ఎంతవరకు రాజ్యాంగాన్ని అమలు చేశారని ప్రశ్నించారు. అబద్ధపు పాలన కారణంగానే కాంగ్రెస్ పార్టీ దేశంలో రెండు రాష్ట్రాలకే పరిమితం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను చేస్తున్న మోసాన్ని నిలదీస్తూ బీఆర్ఎస్ పార్టీ కూడా త్వరలో ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రచారం చేయనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ముఖ్యమైన 4 వేల ఫించన్, మహిళలకు నెలకు 2500 రూపాయలు, డిగ్రీ చదివిన విద్యార్థినులకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి శ్రీనివాస్, అచ్చే వేణు,అంజలి, ముద్దసాని సంధ్యారెడ్డి, చల్లా రవీందర్ రెడ్డి, తిమోతి,మేడి సధయ్య, దాసరి బాలరాజు, ఓరుగంటి శంకర్, శ్రావణ్, శేషగిరి, దొమ్మటి వాసు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు నిరసనగా నల్ల బ్యాడ్జీలతో నిరసన

**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 17:**
టిపిసిసి పిలుపుమేరకు స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి పార్టీ ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రికా కేసులో ఈడి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేర్చడం దారుణమని మండిపడ్డారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నుండి కాంగ్రెస్ పై దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. బిజెపి నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా బీజేపీ తన వైఖరిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా నిరసన చేపడుతామని



హెచ్చరించారు. అన్ని పత్రిక నడిచిన విధంగానే నేషనల్ హెరాల్డ్ పత్రిక నడిచిందని, సామాజిక దృక్పథంతో జవహర్లాల్ నెహ్రూ స్థాపించిన కొన్ని ఆర్థిక ఇబ్బందులతోని పత్రిక మూతపడి చాలా సంవత్సరాల అయిందని, బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, దీనిని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య, ముస్తఫా, పాతిపల్లి ఎల్లయ్య, గట్ల రమేష్, పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని, దిటి బాలరాజు, జాలి రాజమణి, బాల రాజ్ కుమార్, నాయిని ఓదెలు యాదవ్, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, యుగంధర్, సింహాచలం, కౌటం సతీష్, నజీముద్దీన్, కూడిదల శివ, ఉదయ్ రాజ్, దాసరి విజయ్, ఎండి యాకూబ్, ధూళికట్ట సతీష్, ఫజల్ బేగ్, ఘనముక్కుల తిరుపతి, గుంపుల తిరుపతి, గడ్డం శ్రీనివాస్, అనుమ సత్యనారాయణ, గుమ్మడి రవి, అల్లి శంకర్, మాలెం మధు, కనుకుంట్ల అశోక్, ఆడేపు రవి, మోహిత్ సన్నీ, బోర్లే శ్రీనివాస్, ఆరే శ్రీనివాస్, లావణ్య, మోబిన్, చెప్పరి శ్రీనివాస్, బాబు మియా, దొంతుల కిరణ్, ఎండి గఫూర్, యాకోబు, పూసాల శ్రీనివాస్, అనిల్, మహమ్మద్, హైమావతి, పద్మ, తమ్మెట సప్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము హుండీ లెక్కింపు

**కబురు న్యూస్, ఇల్లందకుంట ఏప్రిల్ 17**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఈవో సుధాకర్ ఆలయ పాలకవర్గం ఆధ్వర్యంలో ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా? దేవాదాయ ధర్మాదాయ శాఖ కరీంనగర్ జిల్లా - ఇల్లందకుంట మండలం మరియు గ్రామం-శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము యొక్క "2025-శ్రీరామనవమి-వార్షిక బ్రహ్మోత్సవముల" హుండీలను దేవాదాయ శాఖ అధికారుల అధ్వర్యంలో మరియు భక్తుల సమక్షములో తేది: 22/04/2025 మంగళవారం రోజున ఉదయం 09.00 గం,,లకు విప్పి, ఆదాయం లెక్కించుటకు నిర్ణయించనైనది.కావున హుండీల లెక్కింపు నందు ఆసక్తి గల భక్తులు ఎవరైనను తేది: 22/04/2025 మంగళవారం రోజున ఉదయం 09-00 గం,,ల లోపు డ్రెస్ కోడ్ (లుంగీ& బనియన్) తో హాజరుకాగలరని కోరుచున్నాము.దీని ప్రతులు:
సదరు గ్రామ దేవాలయ మరియు ప్రధాన దేవస్థాన కార్యాలయ నోటీసు బోర్డుపై అతికించనైనది. ప్రాంతీయ సంయుక్త కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, మల్టిజోన్ హైదరాబాదు, తెలంగాణ




వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనది.ఉప కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్ జోన్ వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనది.సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కరీంనగర్ వారికి తగు సమాచార నిమిత్తం సమర్పించనైనది.తహశీల్దార్, ఇల్లందకుంట మండలం వారికి తగు సమాచార నిమిత్తం కార్యాలయ నోటీస్ బోర్డుపై అంటించుటకు సమర్పించనైనది.




ఎం.పి.డి.వో. ఇల్లందకుంట మండలం వారికి తగు సమాచార నిమిత్తం మరియు కార్యాలయ నోటిస్ బోర్డుపై అంటించుటకసమర్పించనైద ఇల్లందకుంట గ్రామ పంచాయితీ కార్యాలయము వారికి తగు సమాచార నిమిత్తం కార్యాలయ నోటీస్ బోర్డుపై అంటించుటకు సమర్పించనైనది.సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, ఇల్లందకుంట వారికి తరు చర్య నిమిత్తం సమర్పించనైనది.మేనేజర్ ఎస్.బి.ఐ. ఇల్లందకుంట బ్రాంచ్ వారికి హుండీ లెక్కింపులో పాల్గొనుటకు సమర్పించనైనది పాత్రికేయులు, ఇల్లందకుంట మండలము కి తమతమ పత్రికల యందు ప్రెస్ నోట్ ద్వారా తెలియజేయగలరని కోరనైనది. 11. సదరు దేవస్థాన కార్యాలయ ఫైలునకు జతపర్చనైనదిమరియు దేవస్థాన అర్చక-సిబ్బందికి తెలియజేయనైనది.

## భరోసా ఆధ్వర్యంలో పుట్టినరోజు కానుకగా గొడుగు బహుకరణ



**కబురు న్యూస్, గోదావరిఖని ఏప్రిల్ 17:**
గోదావరిఖని విట్టల్ నగర్ పార్కు సమీపంలో ఉండే నిరుపేద రజకునికి నల్లి ప్రసాద్ కుమార్ జన్మదినం సందర్భంగా భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా ఆధ్వర్యంలో గురువారం గొడుగును బహుకరించారు. ఎటువంటి నీడ లేనటువంటి రజకునికి ఈ గొడుగును ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని, గొడుగు వల్ల మరి కొంతసేపు తాను పనిచేసుకుంటానని రజకుడు భావోద్వేగానికి గురయ్యాడు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బొల్లం మధుబాబు, పైడిపల్లి దీపక్ కుమార్, హాకీ, ఎండి హాకీమ్, 12వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సది పాల్గొన్నారు.




# రజనీ కూలీకి తెలుగులో డిమాండ్

కబురు సినిమా ఏప్రిల్ 17:
సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీక్రి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.

# కేరళ సినిమా అవార్డుల ప్రదానం

# ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు

కబురు సినిమా ఏప్రిల్ 17:




తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.

# ఆర్‌ఆర్‌ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన

## జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు



కబురు సినిమా ఏప్రిల్ 17:
స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజమౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.

# ఓదెలకు సీక్వెల్‌గా..ఓదెల-2 మూవీ

## అరంధతి, అఖండల కలయికలా సాగినకథ




కబురు సినిమా ఏప్రిల్ 17:
మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. -క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం విడుదలయ్యింది. ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్ళైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ. ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను ఏర్పాటు- చేశారు. ద్వితీయార్థం పూర్తిగా భైరవి ÷ఎ తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది. కానీ, వీళ్లిద్దరి మధ్య జరిగే పోరులో బలమైన సంఘర్షణ కనిపించదు. 'అరుంధతి'లో పశుపతి భీకర ప్రేతాత్మగా మారడానికి బలమైన బ్యాక్‌స్టోరీ ఉంటుంది. కానీ, దీంట్లో తిరుపతి అంతటి స్థాయి భీకర ప్రేతాత్మగా మారడాన్ని మెచ్చే విధంగా చూపించలేకపోయారు. అలాగే భైరవిగా తమన్నా పాత్రకు ఇచ్చిన ఎలివేషన్‌కు.. ఆ తర్వాత తిరుపతి ప్రేతాత్మతో జరిగే పోరులో ఆమె తలపడే విధానానికి అసలే మాత్రం పొంతన ఉండదు. ఓ మామూలు ప్రేతాత్మ ముందు శివశక్తి అయిన ఆమె పదే పదే నిలువలేకపోవడమన్నది సగటు- ప్రేక్షకుడికి రుచించదు. పతాక సన్నివేశాల్లో భైరవి, తిరుపతి ప్రేతాత్మ మధ్య జరిగే ఓ భీకర పోరు, మాస్ మూమెంట్స్ ప్రేక్షకుల్ని కాస్త మెప్పిస్తాయి. అయితే కథనంలో బలం లేదన్న తీరు సగటు ప్రేక్షకుడు చర్చించుకోవడం గమనార్హం.

# అందుకే దూరంగా ఉన్నా.. క్షమాపణలు చెప్పిన నజ్రియా



కబురు సినిమా ఏప్రిల్ 17:
గతేడాది చివర్లో 'సూక్ష్మ దర్శిని'తో ప్రేక్షకులను పలకరించారు నటి నజ్రియా . దీని షూటింగ్ పూర్తయిన నాటినుంచి ఆమె సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో రకరకాల కామెంట్స్ మొదలయ్యాయి. తాజాగా నజ్రియా ఒక ఎమోషనల్ నోట్ విడుదల చేశారు. తాను మానసికంగా ఇబ్బందులు పడుతున్నానని, త్వరలోనే కోలుకుంటానని చెప్పారు. తనను సంప్రదించాలనుకున్న వారికి అందుబాటులో లేనందుకు క్షమించమని కోరుతూ నోట్ విడుదల చేశారు."నేను కొంతకాలంగా అందరికీ దూరంగా ఉంటున్నాను. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేను. నా 30వ పుట్టినరోజు, నూతన సంవత్సర వేడుకలు, నా చిత్రం సక్సెస్ మీట్‌లు.. ఇలా దేనికీ నేను హాజరుకాలేదు. ఎన్నో ముఖ్యమైన క్షణాలను మిస్ అయ్యాను. నా గురించి వివరాలు తెలుసుకోవడం కోసం ప్రయత్నించిన అందరికీ ధన్యవాదాలు. వాళ్ల ఫోన్‌లకు నేను సమాధానం ఇవ్వలేదు. నాకు వారి సినిమాల్లో పాత్రలు ఇవ్వడం కోసం ఎంతోమంది ఫోన్‌లు చేశారు. వారి ఫోన్లు నేను తీయలేదు. ఈ విషయంలో అందరినీ క్షమించమని కోరుతున్నాను. ఇది నాకు చాలా కఠినమైన సమయం. నేను త్వరలోనే కోలుకుని మీ ముందుకువస్తాను" అని చెప్పారు. తాజాగా తాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును అందుకున్నట్లు చెప్పారు. ఇక ఈ పోస్ట్‌ను సమంత లైక్ చేశారు.రాజా రాణి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు నజ్రియా. తర్వాత ఫహద్ ఫాజిల్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కొన్ని రోజులుగా నజ్రియా అందరికీ దూరంగా ఉండడంతో వీరిద్దరూ విడిపోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఆమె పోస్ట్‌పై నజ్రియా నజీం ఫహద్ అని రాయడంతో వీటికి చెక్ పడింది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com